

'గుస్సాడి పండుగకు ముందే ఆర్థిక సాయం ఇప్పించండి'

బోథ్, అక్టోబరు9(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగకు ముందే గుస్సాడి బృందాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందించే ఆర్థిక సహాయాన్ని ఇప్పించేలా చూడాలని బోథ్ మాజీ ఆత్మ చైర్మన్ ఎం.సుభాష్‌ను ఆదివాసీ నాయకులు భీమ్రావులు కోరారు. గురువారం వారు స్థానిక శాసనసభ్యులు జాదవ్‌అనిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఆర్థికసాయం ముందేఇస్తే పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు.

మనసే మన శక్తి

- మనసు బలంగా ఉంటే జీవితం వెలుగుతుంది
- నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 5



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

కాంగ్రెస్ బీసీలను వాడుకుంటోంది

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): రాజకీయ లబ్ధిపొందాలన్న దురుద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ బీసీలను వాడుకుంటోందని, న్యాయపరమైన చిక్కులు వస్తాయన్న విషయాన్ని బీజేపీ గతంలోనే చెప్పినా పట్టించుకోలేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. జీవో9 అమలుపై హై కోర్ట్ స్టే ఇచ్చిన నేపథ్యంలో స్పందించిన ఆయన ఈ పరిస్థితికి ప్రభుత్వ లోపమే కారణమని విమర్శించారు. రిజర్వేషన్ అనే ఆశల పల్లకీలో బీసీలను ఊరేగిస్తున్నారని, కాంగ్రెస్ చేతకాని తనాన్ని ఇతర పార్టీలపై నెట్టే ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. దీన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.

భక్తి ప్రపత్తులతో ప్రవచనాలు

ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాల కృష్ణ మఠంలో శ్రీమద్రామయణ ప్రవచనాలు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. ప్రత్యేక పూజల అనంతరం ప్రవచనాన్ని ప్రారంభించారు. సహస్ర లింగార్చన భక్త బృందం ఆధ్వర్యంలో గురువారం నుంచి ఈనెల 18 వరకు ప్రవచనాలు కొనసాగనున్నాయి. వాల్మీకి విరచిత సంపూర్ణ శ్రీమద్రామయణ ప్రవచన ప్రదమైన యజ్ఞంలో భాగంగా బ్రహ్మ శ్రీపనతుల మేఘరాజ్ శర్మ ప్రవచనాలను వినిపించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కాగా వారికి రామాయణ విశిష్టతను వివరించారు.

'రిజర్వేషన్లలపై ప్రభుత్వానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు'

ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికలపై నెలకొన్న సందిగ్ధతకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని, రాజకీయంగా లబ్ధి పొందాలన్న ఉద్దేశంతోనే సీఎం రిజర్వేషన్ల పేరిట మభ్యపెడుతున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆక్షేపించారు. గురువారం పార్టీ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని హైకోర్టు స్టేపై స్పందించారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచే సమయంలోనే 42శాతం రిజర్వేషన్ల పరిణామాల గురించి ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని, రాజకీయంగా లబ్ధిపొందాలన్న ఉద్దేశంతోనే బీసీలకు హామీలు ఇచ్చారని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

'స్థానిక' ఎన్నికలకు బ్రేక్



- హైకోర్టు స్టేతో అంతా అయోమయం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాల నేతలు
- స్థానిక సమరంపై ఆశావహ నేతల్లో తీవ్రనిరాశ
- తొలిరోజు బజార్‌హత్నూర్‌లో ఒకే నామినేషన్ దాఖలు
- సర్కారు నిర్ణయంపై పార్టీ నేతల ఆసక్తి

హైకోర్టు స్టేతో స్థానిక ఎన్నికలకు బ్రేక్‌పడింది. గత రెండు రోజులుగా కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. దీంతో 'స్థానిక' ఎన్నికలపై మళ్లీ గందరగోళ పరిస్థితులకు దారి తీస్తుంది. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ విడుదల చేసిన జీఓ 9పై కూడా స్టేను విధించడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎన్నికలపై మొదటి నుంచి పలు అనుమానాలు, సందేహాలు వ్యక్తమమయ్యాయి. ఊహించినట్లుగానే స్థానిక ఎన్నికలు వాయిదా పడ్డాయి.

ఆదిలాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 20 జడ్పీటీసీ స్థానాలు, 166 ఎంపీటీసీ స్థానాలు, 473 సర్పంచ్, 3870 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకపోవడంతో ఆశావహ నేతలు స్థానిక ఎన్నికలపై అంతగా ఆసక్తి చూపలేదు. రిజర్వేషన్లపై స్పష్టత వచ్చేంత వరకు వేచిచూసే ధోరణితోనే కనిపించారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ప్రకారమే జిల్లా అధికారులు ముందుకెళ్లారు. చివరకు ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో అధికార వర్గాలతో పాటు రాజకీయ వర్గాల్లో తీవ్ర నిరాశ కనిపిస్తోంది.

పెరిగిన బీసీ స్థానాలు

ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడంతో జిల్లాలో బీసీ స్థానాలు భారీగా పెరిగాయి. దీంతో బీసీ వర్గాల్లో రాజకీయ పదవులపై ఆశలు రేకెత్తించాయి. అంతలోనే బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలో గత స్థానిక ఎన్నికల్లో బీసీలకు ఒక్క స్థానం కూడా రిజర్వ్ కాలేదు. కానీ ఈ సారి 20 జడ్పీటీసీ స్థానాలకు 8 జడ్పీటీసీ స్థానాలు బీసీలకు కేటాయించారు. అలాగే 166 ఎంపీటీసీ స్థానాలకు గాను బీసీలకు 50 స్థానాలను రిజర్వ్ చేశారు. సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లోను బీసీ స్థానాలే అధికంగా ఉన్నాయి. నేరడిగొండ, ఇచ్చోడ, ఆదిలాబాద్‌రూరల్ పలు మండలాల పరిధిలోని గ్రామాల్లో బీసీలు లేని గ్రామాల్లోను సర్పంచ్ స్థానాలకు బీసీ రిజర్వేషన్లను కేటాయించారు.

అంతా సైలెంట్..

స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఇక ఎన్నికలు జరుగడం ఖాయమని భావించిన అంతలోనే అందరి అంచనాలు తారుమారయ్యాయి. ఉదయం నోటిఫికేషన్ విడుదల చేసిన సాయంత్రానికి వాయిదా పడడంతో ఆశావాహ నేతల్లో తీవ్ర నిరాశ కనిపిస్తోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహ నేతలు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసుకున్నారు. అలాగే ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమయ్యాయి. కొన్ని మండలాల్లో అభ్యర్థులను కూడా ప్రకటించారు. చాలా గ్రామాల్లో ముందస్తుగా విందులు, మందు పార్టీలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు హామీల జాబితాను కూడా సిద్ధం చేసుకున్నారు. ప్రధాన పార్టీల్లోకి వలసల జోరు కూడా భారీగా పెరిగింది. పోటాపోటీగా ప్రచారానికి దిగే సమయంలోనే ఎన్నికలపై స్టే విధించడంతో అంతా సైలెంటై పోయారు.

ఒకే ఒక నామినేషన్ దాఖలు

షెడ్యూల్ ప్రకారం తొలివిడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణకు అధికారులు అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేశారు. గురువారం ఉదయం 10.30నుంచి మండలకేంద్రాల్లో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. జిల్లాలో తొలి విడతలో బోథ్ నియోజకవర్గంలోని పది మండలాల్లో (మిగతా 4వ పేజీలో)

జిల్లాకు జాతీయ పురస్కారాలు

ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు9(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాకు మరోసారి జాతీయ పురస్కారాలు వరించాయి. నీతి అయోగ్ అమలు చేసిన 'యూజ్ కేస్ చాలెంజ్ నీతి ఫర్ స్టేట్స్' కార్యక్రమం కింద విద్య, సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం, పోషణ విభాగాల్లో జిల్లా అందజేసిన నాలుగు వినూత్న యూజ్ కేసులు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు అంశంలో ఎడ్యుకేషన్ థీమ్ కింద జాతీయ విజేతగా నిలిచి రూ.2లక్షల బహుమతిని అందుకుంది. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద నార్నూర్ మండలంలో అమలుచేసిన ఇంగ్లీష్ ఫౌండేషన్ లెర్నింగ్ ప్రోగ్రాంకు గుర్తింపు లభించింది. విద్యార్థుల భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంపై దృష్టిసారించడం సత్ఫలితాలను ఇచ్చింది. విద్యార్థుల ఇంగ్లీష్ భాష పునాది బలపరిచే దిశగా పనిచేయడంతో రెండోదశలో కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా అన్నిపాఠశాలలకు విస్తరించనున్నారు. అదనంగా విద్య, సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం, పోషణ విభాగాలకు ప్రోత్సాహక అవార్డులు దక్కగా ఇందులో ఒక్కో విభాగానికి రూ.లక్ష బహుమతి లభించింది. తాజాగా అవార్డులతో ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేకతను చాటుకుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఐటీడీఏ బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ

ఉట్నూర్, అక్టోబరు9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సీనియర్ లెక్చరర్ రాథోడ్‌మాణిక్ రావ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ మనోహర్ గతనెలలో ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. మాణిక్‌రావుకు రిటైర్డ్‌ప్రిన్సిపాల్ మనోహర్, వైస్‌ప్రిన్సిపాల్ రామారావు శుభాకాంక్షలు తెలిపారు.



రాథోడ్ మాణిక్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

పంట చేలలో గంజాయి సాగు

- పత్తి, కంది పంటల్లో అంతర పంటగా గంజాయి
- పంట చేళ్లలో 160 గంజాయి మొక్కల స్వాధీనం
- స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.16 లక్షలు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్‌రెడ్డి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలం అశోదగ్రామంలో పంటపొలాల మధ్య భారీ ఎత్తున గంజాయి మొక్కలు పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ రూరల్ ఎస్సై విష్ణువర్ధన్ ప్రత్యేక బృందంతో పంటచేలలో అంతర పంటగా పెంచుతున్న గంజాయి మొక్కలను పట్టుకున్నట్లు డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. గ్రామీణ మండలంలోని అశోద గ్రామంలో అంతర పంటగా సాగు చేస్తున్న 160 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడు మిత్రం భుజంగ్‌రావును అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. వాటి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.16 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. గంజాయి పండిస్తున్నవారి పట్ల కేసులో నమోదుచేసి వారికి ప్రభుత్వపథకాలు వర్తించకుండా కలెక్టర్‌కు నివేదికలు పంపనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంత భారీఎత్తున గంజాయిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన రూరల్ సీఐ కె.ఫణిధర్, రూరల్ ఎస్సై వి.విష్ణువర్ధన్, సిబ్బంది మంగల్ సింగ్, విఠల్, సురేష్‌ను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభినందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ కె.ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

ఉరేసుకొని ఉపాధ్యాయుడి ఆత్మహత్య

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకొని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌లో గురువారం చోటుచేసుకుంది. మావల సీఐ స్వామి కర్రె తెలిపిన వివరాల ప్రకారం.. బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన విజయ్ కుమార్ (60) ఇచ్చోడ మండలంలోని బోరిగామ జడ్పీఎస్ఎస్ స్కూల్లో తెలుగు టీచర్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబంలో జరిగిన ఘర్షణ కారణంగా విజయ్ కుమార్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈక్రమంలో శ్రీనగర్‌లోని తన నివాసంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు.



జైనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పీవో

విధులు విస్మరిస్తే చర్యలు

- విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి
- హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు: ఐటీడీఏ పీవో

ఉట్నూర్, అక్టోబరు9(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది విధులను విస్మరిస్తే చర్యలు తప్పవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా హెచ్చరించారు. గురువారం జైనూర్ మండలకేంద్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. బాలికల ఆశ్రమం పాఠశాలలోని రిజిస్టర్లు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని అన్నారు. విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేకచర్యలు చేపడుతోందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తోందని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ప్రతీరోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సీ విటమన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మండలకేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు వ్యాప్తిచెందకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.



బ్రిడ్జి దగ్గర ప్రమాదకరంగా దాటుతున్న కారు

భయం భయంగా ప్రయాణం

- భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు
- రోడ్డుపై పెద్ద గుంతలు

నార్నూర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో మండలంలోని దుప్పాపూర్ గ్రామం శివారు ఘాట్ మలుపు వద్ద గల బ్రిడ్జిపై పెద్దగుంతలు పడింది. రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. సైద్‌పూర్, బేల, ఆదిలాబాద్, గాదిగూడ, మహారాష్ట్ర జీవితి వెళ్లే రోడ్డుపై నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. రోడ్డుపై గుంతలను చూసి ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి గుంతను పూడ్చి ప్రయాణం సౌకర్యవంతంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వెళ్లి రావమ్మా.. బంగారు బతుకమ్మ

- ఆదిలాబాద్ పట్టణంలో ఘనంగా బతుకమ్మ సంబరాల



బతుకమ్మలను ఎత్తుకుని వస్తున్న మహిళలు, యువతులు



గద్దెల వద్ద బతుకమ్మ పాటలు పాడుతున్న మహిళలు



బతుకమ్మను నిమజ్జనం చేస్తూ..

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వివిధ కాలనీలకు చెందిన మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గద్దెల వద్దకు తీసుకువచ్చారు. అనంతరం పాటలు పాడుతూ సందడి చేశారు. స్థానిక ఖానాపూర్ చెరువు వద్దకు బతుకమ్మలను తీసుకువచ్చి పూజలు చేశారు. వెళ్లిరావమ్మా.. బంగారు బతుకమ్మా అంటూ నిమజ్జనం చేసి ఇళ్ల నుంచి తెచ్చుకున్న నైవేద్యాలను స్వీకరించారు. బతుకమ్మ ఉత్సవాలతో ఆయా కాలనీల్లో కోలాహల వాతావరణం నెలకొనగా.. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

ఎమ్మెల్యే పాయల్‌కు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జిన్నింగ్ పరిశ్రమల యజమానులు

ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నష్టాల్లో నడుస్తున్న జిన్నింగ్ మిల్లులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రులకు విన్నవించారు. కేంద్రం, సీసీఐ జిన్నింగ్ పరిశ్రమలను లీజ్‌కు తీసుకుని పత్తి కొనుగోళ్లు చేపట్టాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరగా... ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ విషయమై గురువారం జిన్నింగ్ పరిశ్రమల యజమానులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. తమ సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దినేష్ మాటోలియ, రాజ్ కుమార్ చింతావార్, గణేష్, విలాస్, మౌనిష్, హేమంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌ను పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

నిర్మల్‌రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంట వేణుగోపాల్, మేడిపల్లి మాజీసర్పంచ్ కుంటపద్మాకర్ అమ్మమ్మ కుంట లక్ష్మీబాయి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు గురువారం మేడిపల్లిలో పద్మాకర్, వేణుగోపాల్ సోదరులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. శ్రీహరి రావు వెంట వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, సోన్ మండల పార్టీ అధ్యక్షుడు నక్కల మధుకర్ రెడ్డి, తదితరులున్నారు.

చోరీకి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తి



సీసీపుటేజ్‌కు చిక్కిన దుండగులు

భైంసారూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాటేగాంలో గురువారం ఉదయం మూడుగంటల సమయంలో ఫొటోస్టూడియో, ఫర్టిలైజర్‌లో షాప్‌లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. షాపుషెటర్లను నట్లతో విప్పి షాప్‌లో చొరబడి ఉన్న వస్తువులను చిందరవందరగా చేసి కౌంటర్‌లో ఉన్న రూ.1,500లను దుండగులు దొంగిలించడంతో షాప్‌యజమాని వెంకటిరెడ్డి శ్రావణ్ పోలీసులకు సమాచారం అందించారు. వారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శంకర్ తెలిపారు.

నీటి గుంతలో పడి ఒకరి మృతి



నీటి గుంతలో మృతి చెందిన వ్యక్తి

నిర్మల్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మోటార్ సైకిల్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొని రోడ్డు పక్కన గల నీటి గుంతలో పడి వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకా రం... గురువారం మధ్యాహ్నం ముజ్గి, చిట్యాల గ్రామాల మధ్యలో రోడ్డు పక్కన నీటి గుంతలో ఒక గుర్తు తెలియని వ్యక్తి, పక్కన ఒక మోటార్ సైకిల్ పడి ఉందని సమాచారం రావడంతో, అట్టి మోటార్ సైకిల్ ద్వారా అతని వివరాలు తెలుసుకొనగా దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ తండా గ్రామానికి చెందిన మేగావత్ శ్రీనివాస్ అని తెలిసింది. వెంటనే అతని కుటుంబ సభ్యులకు తెలిపి వారు వచ్చిన తర్వాత కేసు నమోదు చేసుకొని, మృత దేహాన్ని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

వయోవృద్ధులకు చద్దర్ల పంపిణీ

నిర్మల్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి):టాటాఇన్సూరెన్స్ సిబ్బంది వారిఆధ్వర్యంలో గురువారం జిల్లాకేంద్రంలో రతన్ టాటా ప్రథమ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాగర్ కాలనీలో డబ్ వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు చద్దర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్ధారణ పరీక్షలు

బజార్‌హత్నూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కుష్టువ్యాధిని ఎండీటీ చికిత్సతో ఏ దశలోనైనా నయం చేయవచ్చని డిప్యూటీ పారామెడికల్ అధికారి సిడాం వామన్‌రావు తెలిపారు. మండలంలోని గిరిజాయి గ్రామంలో గురువారం కుష్టువ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరికి కుష్టు వ్యాధి సోకినట్లు నిర్ధారణ చేసి మందులను అందజేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. ప్రజలు ఈ వ్యాధి పట్ల భయాన్ని వీడి అనుమానిత లక్షణాలు ఉంటే స్థానిక ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలని ఆశా కార్యకర్తకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓరమేష్, హెచ్‌ఈఓ సూర్యప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ గాజుల రమేష్, ఆశాకార్యకర్త సునీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి. తాజాగా గురువారం ఆదిలాబాద్ రూ రల్ మండలం ఖార గ్రామ మాజీ ఉప ససర్పంచ్‌తోపాటు, బేల, జైనథ్ మండలాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కం ది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. స్థానిక ఎ న్నికలలో గెలుపే లక్ష్యంగా అంతా కలసి ముందుకు సాగుతామని అ న్నారు. కార్యక్రమంలో నాయకులు గిమ్మ సంతోష్ రావు, కొండ గంగాధర్, సామరూపేష్‌రెడ్డి, దేవిదాస్, ఆశన్న,చంద్రషాప్,అశోక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



ఉట్నూర్ పోలీసుల అదుపులో ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు

ఉట్నూర్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): భారత రాష్ట్ర సమితి కార్య నిర్వహణ అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన బస్ భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఉట్నూర్ పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. బస్ భవన్ ముట్టడికి కేటీఆర్ పిలుపునివ్వడంతో గురువారం ఉదయం బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీసులు పోలీసు స్టేషన్‌కు తరలించారు. బీఆర్‌ఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, మాజీ వైస్ ఎంపీపీ సలీముద్దీన్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు కాటం రమేష్, సిడాంసోనేరావు పటేల్, కుర్సెంగా భూమన్న, పడేదాం శ్రీకాంత్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బీఆర్‌ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు ఎన్ని సార్లయిన అక్రమ అరెస్టులు కావడానికి భయపడేది లేదన్నారు. ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడం మానుకుంటే మంచిదన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

భీంపూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గిరిజన గ్రామం గొల్లగాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 50 మంది గిరిజనులు గురువారం నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ సమక్షంలో కేటా శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ సర్కార్ హయాంలో గిరిజనుల కోసం ఎన్నో సంక్షేమ పతకాలు అమలు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

డిజిటల్ బోధనకు సిద్ధమవుతున్న టీచర్లు



శిక్షణకు హాజరైన గణిత ఉపాధ్యాయులు

ఉట్నూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కూడా డిజిటల్ విద్యాబోధన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల విద్యాధికారి ఆశన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న బీఎడ్ కళాశాలలో ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల కృషితో మెరుగైన విద్యబోధన అందించడంతో పాటు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం ద్వారా విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ శిక్షణ పొందిన, ఉత్తమ విద్యావంతులతో విద్యబోధన నిర్వహిస్తున్నందున తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించడానికి సిద్ధం అయ్యారన్నారు. ఉపాధ్యాయులు కూడా క్రమశిక్షణతో విద్యార్థులకు చదువులు అందించాలని సూచించారు. డిజిటల్ గణిత విద్యాబోధన శిక్షణ ఇవ్వడానికి వచ్చిన జిల్లా రిసోర్స్ పర్సన్లు సుభాష్, సంతోష్, నిరూప్ నువ్వ మాట్లాడుతూ కోడింగ్ లాంగ్వేజ్ ద్వారా గణిత బోధన నిర్వహించడం జరుగుతుందన్నారు. కంప్యూటర్‌లో ఉన్న వరల్డ్,ఎకెక్సెల్ అంశాలతో పాటు ఏఐ విషయాల పై కూడా గణిత ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టు మ్యాన్‌ల సేవలు అభిందనీయం



పోస్ట్‌మ్యాన్‌లను సన్మానిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్ టౌన్,అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి) : తపాల శాఖ ద్వారా ప్రజలకు నిత్యం సేవలందించే పోస్టు మ్యాన్‌ల కృషికి గుర్తింపుగా వారిని సత్కరించినట్లు తెలంగాణ స్టేట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అధ్యక్షుడు జనగం సం తోష్ తెలిపారు. ప్రపంచ తపాల దినోత్సవాన్ని పురస్కరించుకుని అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు పోస్టమెన్ లను శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈసందర్భంగా జనగం సంతోష్ మా ట్లాడుతూ 70ఏళ్లుగా కనీస రోడ్డు సౌకర్యాలు లేని ప్రాంతాలకు సైతం పోస్ట్ మ్యాన్‌లు లేఖలు అందిస్తూ తమదైన సేవలందిస్తున్నారని తెలిపారు. ఈకా ర్యక్రమంలో జగదీష్ అగర్వాల్, దు ర్గం రాజేశ్వర్, రాఘవేంద్రనాథ్‌యాదవ్ పాల్గొ

హిందువుల ఐక్యతకు ఆర్‌ఎస్‌ఎస్ కృషి



మాట్లాడుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉపాధ్యక్షుడు నారి

నిర్మల్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ శాస్త్రి నగర్ బస్తీ ఆధ్వర్యంలో స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో విజయ దశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధానవక్త నారి వినోద్ కుమార్ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు) ప్రసంగించారు.1925లో ప్రారంభమై నేడు దేశ వ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాల్లో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతనుశాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన్ కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరేణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటి జన జాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. ముక్క నరేన్, జిల్లా సంఘ చాలక్ నూకల విజయ్ కుమార్, మంచిర్యాల నాగభూషణం, రాఘవులు, తాళ్ల అనిల్, మూట గణేష్, వినోద్, సుదర్శన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ చేసుకోండి



ఈ కేవైసీ ప్రక్రియను పరిశీలిస్తున్న దృశ్యం

తానూర్,అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జౌలా(కే) గ్రామంలో కొనసాగుతున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని గురువారం ఈజీఎస్‌ఏపీవో శివలింగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామి కూలీలు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నామినేషన్ల ఏర్పాట్లు

బోథ్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభంకాగానే మొదటి రోజైన గురువారం బోథ్, సోనాల ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట పోలీసు బందోబస్తు నిర్వహించారు. అంతేకాక నామినేషన్ల దరఖాస్తుల పరిశీలన కోసం ఆర్వో రిటర్నింగ్ అధికారులకు వారి వారి స్థానాలను కేటాయించడంతో నామినేషన్ పత్రాలు పరిశీలనకు సిద్ధమయ్యారు. అయితే ఆయా మండలాల ఎంపీడీఓలు వెంటనే పర్యవేక్షించారు.

సోనాల మండల కేంద్రంలో కపాస్ కిసాన్ యాప్‌ను బహిష్కరించిన రైతులు

బోథ్,అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పలు గ్రామాలకు చెందిన రైతులు సమావేశమై కేంద్ర ప్రభుత్వం పత్తి విక్రయాలపై తీసుకు వచ్చిన కపాస్ కిసాన్ యాప్‌ను బహిష్కరిస్తున్నట్లు తీర్మాణించారు. ఈ మేర కు గురువారం స్థానిక ఏఈఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తాము నిరక్షరాస్యమని తమ వద్ద స్మార్ట్ ఫోన్లు లేవని ఫలితంగా తాము పత్తిని విక్రయించుకోలేమని పేర్కొంటున్నా రు. అంతేకాక కొంత మంది రైతులకు సిగ్నల్ వ్యవస్థ లేక ప త్తిని అమ్ముకోలేక పోతామని పేర్కొంటున్నారు. ఏది ఏమైనా కొంత మంది రైతులు వ్యతిరేకిస్తున్నారు. అంతేకాక స్లాట్ బుకింగ్ విధానం తమకు తెలవదని తాము పండించిన అమ్ముకోవాలంటే ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వాపోతున్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నిర్మల్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్‌కిషన్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో గల బీఆర్‌ఎస్ భవన్‌లో దిలావర్‌పూర్, నర్సాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ విషయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి అందరికీ తెలియజేసేలా కార్యకర్తలు కృషి చేయాలని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ కొట్టి బీఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్‌నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'స్థానిక' ఎన్నికలకు బ్రేక్

(3వ పేజీ తరువాయి)

10 జడ్పీటీసీ స్థానాలతో పాటు 80 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.తొలి రోజు బజార్‌హత్నూర్ మండలం స్థానిక ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూర్యవంశీపాండురంగ్ ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. మిగితా 9 మండలాల్లో నామినేషన్‌లు దాఖలు కాలేదు. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల పై స్పష్టత లేక పోవడమే ఇలాంటి పరిస్థితికి కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హైకోర్టు స్టేతో శుక్రవారం నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ఉండదని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

జోరుగా చర్చ

స్థానిక ఎన్నికలు వాయిదా పడడంతో గ్రామాల్లో జోరుగా చర్చ కొనసాగుతుంది. ఏ నలుగురు కలిసిన స్థానిక ఎన్నికల పైననే చర్చించుకోవడం కనిపిస్తుంది. తదుపరి ప్రభుత్వ నిర్ణయం కోసం రాజకీయ వర్గాలతో పాటు అధికారుల్లో ఆసక్తి నెలకొంది. గురువారం రాత్రి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో అధికారుల్లో కొంత అయోమయం కనిపించింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రధాన పార్టీల టికెట్ల కోసం ముమ్మర ప్రయత్నాలు చేశారు. చివరకు ఎన్నికలు వాయిదా పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. నామినేషన్లకు రెండు రోజుల సమయం మాత్రమేమిగిలి ఉండడంతో కొంత హడావిడే కనిపించింది. కోర్టు ఆదేశాల ప్రకారమే ముందుకు వెళ్తారా లేదా పాత పద్ధతిలోనే ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందా అనే దాని పై రాజకీయ వర్గాల్లో ఆసక్తి కనిపిస్తుంది.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంఈవో ముత్యం

కుంటాల,అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో ముత్యం అన్నారు. గురువారం కుంటాల మండలంలోని కల్లూరు కస్తుర్బా పాఠశాలనుఆయన పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన వి ద్యను అందించడంతో పాటునాణ్యమైన భోజనం కూడా అందించాలన్నారు. అం తేగాకుండా కస్తుర్బా పాఠశాల బాలికల పాఠశాల అయినందున సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగాఉండాలనిసూచించారు.రాబోయే రోజుల్లో పదోతరగతిలో ఉత్తీర్ణతశాతంపెంచాలన్నారు.ఈసందర్భంగాఆ య న తరగతి గదిలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులు అ డిగి తె లుసుకున్నారు.ఉపా ధ్యాయులు,విద్యార్థుల హాజరుతీరుపరిశీలించారు.కార్యక్రమంలో హెచ్‌ఎం ఉపాధ్యాయులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాల్వ దేవస్థానం మాజీ చైర్మన్

- కాంగ్రెస్‌కు రాజీనామా

దిలావర్‌పూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఉజారం మహేష్ బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. గతంలో బీఆర్‌ఎస్‌లోనే ఉన్న మహేష్ మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితో పాటు కాంగ్రెస్‌లో చేరారు. అయితే కాంగ్రెస్‌లో సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో నిరాశకు గురయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 60 మంది కార్యకర్తలతో కలిసి సొంతగూటికి చేరుకున్నారు. నిర్మల్ జిల్లా బీఆర్‌ఎస్ సమన్వయకర్త కే. రాంకిషన్ రెడ్డి మహేష్‌కు బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు డా. సుభాష్ రావు, మండల కన్వీనర్ ఎలాల చిన్నారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దృష్టి దినోత్సవం

ముథోల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో భోస్లే గోపాల్ రావు కంటి దవాఖానలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ముథోల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్‌కి కంటిపై అవగాహన కల్పించారు. కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ కంటి జబ్బుల గురించి డాక్టర్ రోహన్, డా. హారికలు అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా సీబీఎం ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ బిల్ గేట్స్ హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నరేష్ రావు, సందీప్ రావు, శ్రీకాంత్, డా. గౌరీ, డా. అంజలి, డా. ముద్ర, సాయన్న, పెండెల లక్ష్మణ్, గంగాధర్, దత్తు, అభినందన్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగత ఎన్నికల్లో సత్తాచాటాలి



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కుభీర్, అకోబరు 9 (ఆంధ్రజ్యోతి) : సంస్థాగత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ అన్నారు. గురువారం మండలంలోని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అనిల్, పీఏసీఎస్ ఛైర్మన్, మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, మాజీ మండల వైస్‌ఛైర్మన్ మోహియోద్దీన్ గ్రామస్తులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో అమలు చేసిన సంక్షేమాలను వివరిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పుప్పాల పీరాజీ, మాజీ జడ్పీటీసీ దేవిదాస్, మెంచు రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మామడలో ఎంపీటీసీకి నామినేషన్ దాఖలు



నామినేషన్ వేస్తున్న బైరెడ్డి మానస

మామడ,అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి):మండలంలోని వాస్తాపూర్ ఎంపీటీసీ (జనరల్) స్థానానికి గాయద్‌పల్లి గ్రామానికి చెందిన జాదవ్ జవహర్ లాల్ అనే వ్యక్తి గురువారం రోజున మామడ మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన చేసిన నామినేషన్ సంఘటన అటు ఉంటే కోర్టు 42 బీసీ రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఎలక్షన్ ఎలా ఉంటుందో అని ప్రజాప్రతినిధులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పెంబి: మండలంలోని మందపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా బైరెడ్డి మానస బుధవారం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీఆర్‌ఎస్ నుండి ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

రైతుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న లోలం శ్యామ్‌సుందర్

లోకేశ్వరం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : మక్క కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర రూ. 2,400లు అందించాలని డిమాండ్ చేశారు. రైతులు దళారులకు రూ. 1,500 నుంచి 1,600లకు అమ్మి మోసపోతున్నారని ఇప్పటికే రైతు భరోసా రాక, రుణ మాఫీ లేక రైతులు కష్టాల్లో ఉన్నారని, రైతులకు న్యాయం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యామ్‌సుందర్ అన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్‌సుందర్, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, సందీప్, అనిల్, వేణు పటేల్, దండే రమేష్, ప్రవీణ్, సర్దార్ భోజారెడ్డి, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అస్తవ్యస్తం.. అయోమయం



ఇచ్చోడలో ఇష్టారాజ్యంగా వెళుతున్న వాహనాలు

ఇచ్చోడ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రోడ్లు విస్తరించకపోవడం, డివైడర్ ఏర్పాటు చేయకపోవడం ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు కూడళ్ల వద్ద పోలీసులు కనిపించకపోవడంతో గందరగోళం నెలకొంది. కొందరు వాహనదారులు నిబంధనలు పాటించకుండా, ఇష్టారాజ్యంగా వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జాంకు కారణమైంది. రోడ్డుపై వాహనాలు నిలపడంతో ఆర్టీసీ బస్సులు సైతం రోడ్డుపైనే ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆర్టీసీ బస్సులు రోడ్డుపైనే నిలుపుతుండడంతో ప్రయాణికులు దిగి ఎక్కే వరకు వేనుకనున్న వాహనాలు రోడ్లపైనే ఆగిపోవాల్సి వస్తుంది. వాహనాలు ఎటువైపు వచ్చి, ఎ టువైపు వెళ్లాలో తెలియని దుస్థితి. సంబంధిత ఉన్నతాధికారులు రోడ్లు విస్తరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆకట్టుకున్న సైన్స్ నాటక పోటీలు



నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేలా పలు వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు జిల్లా సైన్స్ అధికారి ఆరే భాస్కర్ తెలిపారు. పట్టణంలోని డైట్ కళాశాలలో మానవజాతి ప్రయోజనం కోసం శాస్త్ర సాంకేతికత ప్రధాన అంశంగా గురువారం నాటక పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అందులో పాల్గొన్న వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు. తెలంగాణ మోడల్ స్కూల్ బంగారిగూడ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో, జడ్పీహెచ్ఎస్ బరంపూర్ ద్వితీయ స్థానంలో, జడ్పీహెచ్ఎస్ ఇంద్రవెల్లి విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ నాటక పోటీలో పాల్గొంటారని జిల్లా సైన్స్ అధికారి ఆరె భాస్కర్ తెలిపారు. పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందని, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు సైతం ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించి సరైన మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం, డైట్ కళాశాల పర్యవేక్షకులు మమత, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

14 ఎంపీటీసీల పరిధిలో 40,625 మంది ఓటర్లు

కుబీర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో మొత్తం 42 పంచాయతీలుండగా వీటటి పరిధిలో 14 ఎంపీటీసీ స్థానాలున్నాయి. పురుషులు 19,836, మహిళలు 20788 మొత్తం 40625 ఓటర్లుఉన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు గాను 86 పోలింగ్ కేంద్రం చొప్పున మొత్తం 344 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

- ఎంపీటీసీ స్థానాలు. పరిధిలోని పంచాయతీలు.. ఓటర్లు ఇలా..
- రంజిని ఎంపీటీసీ స్థానం పరిధిలోని గ్రామాలు రంజిని, ఓటర్లు 617, రంజిని తండా ఓటర్లు 633, పార్డి(కే) 466, తండాలో 453, జాంగాం, మొత్తం రంజిని ఎంపీటీసీ స్థానంలో ఓటర్లు 2874
- సిర్పెల్లి ఎంపీటీసీ పరిధిలో సిర్పెల్లి-1 లో 480, సిర్పెల్లి-2లో 466, ఫకీర్‌నాయక్ తండాలో 765, బెల్గాంలో 634, బెల్గాం తండా-1లో 573, ధార్‌కుబీర్‌లో 528 , మొత్తం 3446 మంది ఓటర్లు ఉన్నారు.
- రాంనాయక్ తండా ఎంపీటీసీ పరిధిలో డొడర్న, రాంనాయక్ తండా, కిషాన నాయక్ తండా, ఆవూజీ నాయక్ తండా మొత్లం 2944 ఓటర్లున్నారు.
- కుబీర్-1 ఎంపీటీసీ పరిధిలో 2789 మంది ఓటర్లు
- కుబీర్-2 ఎంపీటీసీ పరిధిలో 2802 మంది ఓటర్లు ఉన్నారు.
- పల్సి ఎంపీటీసీ పరిధిలో పల్సి, సిర్పెల్లి(హెచ్) పల్సితండా-1 లో మొత్తం 3484 మంది ఓటర్లు ఉన్నారు.
- చొండి ఎంపీటీసీలో చోండి, రాజు, జుమ్డా, కస్రా, కస్రాతండా, మొత్తం 2315 మంది ఓటర్లు ఉన్నారు.
- గోడాపూర్ ఎంపీటీసీ పరిధిలో కుపల్లి, సోనారి, హంపోలి(బి), గోడాపూర్ మొత్తం 3119 మంది ఓటర్లుఉన్నారు.
- నిగ్వా ఎంపీటీసీ స్థానం పరిధిలో నిగ్వా, మోలా 2362 మంది ఓటర్లు
- న్యూసాంగ్వీ ఎంపీటీ స్థానంలో న్యూసాంగ్వీ, సాంగ్వీ, మాలేగాం, అంతర్ని మొత్తం ఓటర్లు 4095 మంది ఓటర్లు
- సాంగ్వీ ఎంపీటీసీ పరిధిలో సౌక, పాంగ్ర, గోడ్సార, సాంగ్వీ ఓటర్లు 206 మంది.
- పార్డి(బి) ఎంపీటీసీ స్థానం పరిధిలో 2815 ఓటర్లు
- హల్దా ఎంపీటీసీ పరిధిలో మర్లగొండ, బ్రహ్మేశ్వర్ తండా, వీరేగాం తండా, హల్దా మొత్తం 2994 మంది ఓటర్లు
- చాతా ఎంపీటీసీ స్థానం పరిధిలో చాత, శివుని, శివుని తండా 2519 ఓటర్లు ఉన్నారు.

పీసీసీ అధ్యక్షుడి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

వేల్పూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గా పదవీ విరమణ పొందిన వేల్పూర్ మండలం లక్కోరకు చెందిన ఉట్నూర్ సుభాష్ గురువారం పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్‌లో మహేష్‌కుమార్ గౌడ్ పార్టీ కండువా కప్పారు. జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని మహేష్‌కుమార్‌గౌడ్ ఆయనకు సూచించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మార గంగారెడ్డి, అన్వేష్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందాన్, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీల్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మహేష్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న రిటైర్డ్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సుభాష్

మనసే మన శక్తి

- మనసు బలంగా ఉంటే.. జీవితం వెలుగుతుంది
- నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

ముథోల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): శరీరానికి జ్వరం వచ్చినప్పుడు మందు వేసుకుంటాం. కానీ మనసు అలసిపోతే...? బాధ, ఒత్తిడి, నిరాశతో నిండిపోతే..? చాలా మంది మౌనంగా భరించేస్తారు. అదే పెద్ద ప్రమాదం. ఈ అవగాహన పెంచేందుకే ప్రతీ సంవత్సరం అక్టోబరు 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని గుర్తు చేసేందుకు ఈ దినోత్సవం 1992లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రారంభించింది. మనసు శ్రద్ధ కోరుకుంటుంది. ప్రతీరోజు ఒత్తిడి, ఆందోళన, నిరాశలతో జీవన శైలిలో మార్పులు వస్తున్నాయి. ఉద్యోగ ఒత్తిడి, విద్య, కుటుంబ సమస్యలు ఇవన్నీ మనసుపై ప్రభావం చూపుతున్నాయి. నిపుణులు చెబుతున్నదేమిటంటే మనసును కూడా శరీరం లాగే చూసుకోవాలి. ఆలోచనల్లో సమతుల్యత, విశ్రాంతి, సానుకూల ఆలోచనలు ఇవే మానసిక ఆరోగ్యానికి బలమైన పునాది అంటున్నారు. మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 8 మందిలో ఒకరికి ఏదో ఒక రకమైన మానసిక సమస్య ఉన్నట్టు డబ్ల్యూహెచ్‌వో చెబుతోంది. ఇందులో డిప్రెషన్, ఆందోళన, ఒంటరి తనం, ఆత్మన్యూనతా భావం వంటి సమస్యలు ప్రధానమైనవి. ప్రత్యేకించి యువతలో ఈ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. సోషల్ మీడియా ప్రభావం, నిరుద్యోగం, ఒత్తిడి దీనికి కారణాలుగా చెబుతున్నారు.

సమస్యను దాచొద్దు.. మాట్లాడండి

మానసిక సమస్యలను దాచడం కాదు. పంచుకోవడం అవసరం. కుటుంబ సభ్యులు, స్నేహితులు, కౌన్సిలర్లతో మాట్లాడడం ద్వారా మానసిక భారాన్ని తగ్గించుకోవచ్చు. మనసు చిందించిన మాటే మనసుకు మందు అని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యమైన మనసుకు చిన్న మార్గాలు ప్రతీరోజు కొంత సమయం ధ్యానం లేదా యోగా చేయడి. మొబైల్, సోషల్ మీడియా వినియోగం పరిమితం చేయండి. మీ ఆత్మీయులతో మాట్లాడండి. మంచి నిద్ర, సరిగ్గా తినే అలవాటు ఉండాలి. సానుకూల ఆలోచనలు పెంపొందించుకోండి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు శారీరక వ్యాధుల మారిదిగానే అవి సిగ్గుపడే విషయం కాదు. సరైన సమయానికి చికిత్స తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని వైద్య నిపుణులు సైతం చెబుతున్నారు. మనసు ఆరోగ్యంగా ఉంటేనే జీవితం సంతోషంగా ఉంటుంది. మానసిక ఆరోగ్యం అంటే కేవలం రోగం లేకపోవడం కాదు సంతోషంగా, సమతుల్యంగా జీవించగల సామ ర్థ్యం అంటున్నారు. ప్రస్తుత యుగంలో నిత్య జీవన శైలి, ఉద్యోగ ఒత్తిడి, విద్య, కుటుంబ బాధ్యతలు, సాం కేతిక ప్రభావం వల్ల మానసిక సమస్యలు గణనీయంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా యువత, వృద్ధులు, ఉద్యోగులు, వేరే మార్గాల ప్రజలు మానసిక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలకు గురవుతున్నారు. నిపుణుల సూచన ప్రకారం సమయానికి మానసిక సమస్యలను గుర్తించి, అవసరమైతే ప్రొఫెషనల్ సహా యం తీసుకోవడం అత్యంత అవసరం. వ్యాయామం, ధ్యానం, సరైన ఆహారం, విశ్రాంతి, హాబీల ద్వారా మా నసిక ఆరోగ్యం నిలుపుకోవడం, మానసిక సమస్యలను దాచకుండా గుర్తించడం సహాయం తీసుకోవడం, కుటుంబం, స్నేహితులు సమాజం ద్వారా మద్దతు పొందడం ప్రతీ వ్యక్తి తన మనసుకు శ్రద్ధ చూపడం, సానుకూల ధృక్పథంతో జీవించడం, ఇతరులను మద్దతుగా నిలిపి సమస్యలను ఎదుర్కోవడం ద్వారా జీవితాన్ని సంతృప్తిగా, సమగ్రంగా మార్చవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



వరల్డ్ మెంటర్ హెల్త్ డే లోగో

ఆరోగ్యానికి వెరీ గుడ్డు

- గుడ్డు సంపూర్ణ పౌష్టికాహారం
- నేడు ప్రపంచ ఎగ్ దినోత్సవం

ముథోల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీరోజు ఒక ఉడకపెట్టిన గుడ్డు తింటే ఏ జబ్బులు దరి చేరవని మన అమ్మమ్మలు తాతయ్యలు అంటుంటారు. ఇప్పుడు ప్రస్తుత కాలంలో గుడ్డు మంచి పౌష్టికాహారమని వైద్యులు సైతం అంటున్నారు. నేడు ప్రపంచ గుడ్డు దినోత్సవం. ప్రతీ సంవత్సరం అక్టోబరు రెండవ శుక్రవారం ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. గుడ్డు పోషక విలువలను గుర్తు చేస్తూ, ఆరోగ్యానికి అండగా నిలిచే ఈ చిన్న ఆహారం ప్రాధాన్యాన్ని ప్రజల్లో పెంపొందించాలనే ఉద్దేశ్యంతో 1966లో అంతర్జాతీయ గుడ్డు కమిషన్ (ఐఈసీ) ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. గుడ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను, దాని పోషక విలువలను, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గుడ్డు పరిశ్రమ పాత్రను ప్రజలకు తెలియజేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఫారం గుడ్డు శాఖాహారమే. తల్లి పాల తర్వాత గుడ్డు నంబర్ వన్‌గా గుడ్డులోని పచ్చని సొన కంటి చూపును పెంచే విటమిన్ అధికం. నిత్య యవ్వనాన్ని పెంచే బి కాంప్లెక్స్ ఈ విటమిన్ గర్భిణులు గుడ్లు ఎక్కువ తింటే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. గుడ్డులోని తెల్ల సొన ద్వారా కడుపులో అల్సర్, గ్యాస్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. గుడ్డు బలిష్టమైనది. వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తక్కువ క్యాలరీలు కలది. వేడి చేయదు. గుడ్డులో రేలిన్, అయోడిన్, హిస్టోడిన్ అధికం. కావునా పిల్లల్లో జ్ఞాపక శక్తి, బరువు పెంచుతుందని వైద్యులు అంటున్నారు. గుడ్డులోని అసంపూర్తి కొవ్వులు హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ను అభివృద్ధిపరిచి గుండె జబ్బులు రాకుండా చేస్తాయి. పచ్చి గుడ్డు ఆమ్లెట్ కంటే ఉడికిన గుడ్డు మంచిది. రోజు రెండు గుడ్లు తిన్నచో ఉబకాయి రాదు. శరీరం గుండె ఆరోగ్యంగా పని చేయుటకు ఉపయోగపడే దాతులు 45, ఇందులో 44 దాతువులు గుడ్డులోనే ఉన్నాయి. గుడ్డులో ప్రోటీన్లు 6.5 గ్రాములు శక్తి 77 కేలరీలు, ఖనిజాలు 12, లవణాలు 8, జీవ పోషకాల నిధి, 12 రకాల విటమిన్లు కొవ్వులో కరిగే విటమిన్లు వేడికి నీటిలో కరిగే విటమిన్లు ఏ,డీ,ఈ,కే నీటిలో కరిగే విటమిన్‌లు బీ1,బీ2, బీ6,బీ12, పోలిక్ యాసిడ్ తదితరవి ఉన్నాయి. గుడ్లు ఆరోగ్యానికి మంచివి. గుడ్డు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారం. పెద్దలు, పిల్లలు, వృద్ధులు ప్రతిరోజు కనీసం ఒక గుడ్డు తినడం అలవాటు చేసుకోవాలి. ఇది శరీరానికి శక్తిని, మనసుకు చురుకుదనాన్ని ఇస్తుందని వైద్యులు సైతం పేర్కొంటున్నారు.



పిల్లల పెరుగుదలలో గుడ్డుకు ప్రాధాన్యం...

పిల్లల ఎత్తు, బలం, మెదడు అభివృద్ధికి గుడ్డు చాలా అవసరం. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో గుడ్డును అందిస్తున్నారు. పేదరికం, పోషకాహార లోపం ఉన్న కుటుంబాలకు గుడ్డు ఆర్థికంగా అందుబాటులో ఉండే ఉత్తమ ఆహారమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో రెసిడెన్షియల్ హాస్టల్‌లలో సైతం విద్యార్థులకు గుడ్లు తప్పనిసరిగా ఆహారంలో చేరుస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు గుడ్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పుకోవచ్చు.

భారత దేశం గుడ్ల ఉత్పత్తిలో ముందంజలో..

భారత దేశం ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది. ఇందులో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్ రాష్ట్రాలు ప్రధాన ఉత్పత్తి కేంద్రాలున్నాయి.

వివిధ రకాల వంటలలో అద్భుతమైన రుచులు..

బాయిల్డ్ ఎగ్, ఆమ్లెట్, బుర్జీ, కర్రీ, పులావ్, కేకులు, బేక్ పదార్థాలు - ఎక్కడ చూసి నా గుడ్డు రుచుల పండుగే. అన్ని వయస్సుల వారికి తేలికగా జీర్ణమయ్యే ఆహారమని పోషక నిపుణులు చెబుతున్నారు.

టికెట్ల కోసం మంతనాలు..

- ఆశావహుల జంపింగులు

బోథ్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వారు టికెట్ల కోసం మంతనాలు జరుపుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ వారు ఒక అడుగు ముందుకు వేసి ఓ ప్రభుత్వ కార్యాలయంలోనే మకాం వేసి చర్చలు జరిపితే బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక శాసనసభ్యులు జాదవ్‌అనిల్‌ను కలిసి తమకు టికెట్టు కేటాయించాలని కోరుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జీ ఆదేశాలతో బోథ్ నాయకులు టికెట్ల విషయంలో ఇక్కడే తెచ్చుకొని ఇన్‌చార్జీ వద్దకు వెళ్లాలని నిర్ణయించుకునట్లు సమాచారం. ఏఏ స్థానాల్లో ఎవరెవరికి టికెట్లు ఇవ్వాలి పోటీలో గెలుస్తారా లేదా అనే విషయాన్ని ఇప్పటికే ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. అయితే కొన్ని స్థానాలకు ఇద్దరు ముగ్గురు పోటీ పడుతుంటే బుజ్జగింపులు చేస్తున్నారు. ఇక రిజర్వేషన్లు ఉన్న స్థానంలో ముందస్తు దూకులను ప్రోత్సహిస్తున్నారు. టికెట్ ఇస్తామంటూ తమతో పార్టీలో చేర్చుకోవడం జరుగుతున్నది. మరోవైపు కమ్యూనిస్టు పార్టీ నాయకులు సైతం ఈ సారి రెండు ఎంపీటీసీ స్థానాల్లో జడ్పీటీసీ స్థానంలో సైతం పోటీకి సిద్ధమవుతున్నారు. తాము గతంలో నుంచి కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షమని అయితే వారు ఆహ్వానిస్తే వెళ్తామని కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఓ నాయకుడు చేరుకుంటున్నారు. ఏదేమైనా బోథ్ మండల రాజకీయం రోజు రోజు సంవత్సరంగా మారుతున్నది.

శిథిలావస్థలో అంగన్‌వాడీ భవన కేంద్రం



స్లాబ్ నుంచి కారుతున్న నీరు

నార్నూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంత గాదిగూడ మండలం సావరి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ భవనం కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. వర్షాకాలంలో వర్షపు నీరు స్లాబ్, గోడల నుంచి రావడం. చలికాలం, ఎండాకాలం పరిస్థితులు కాస్త మెరుగ్గా ఉన్న, వర్షాకాలంలో మాత్రం విద్యార్థులు ఇబ్బందులు పడక తప్పడంలేదు. భయం భయంగా సెంటర్‌కు చిన్న పిల్లలు వెళ్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఇక్కడ ఏర్పడింది. ప్రస్తుతం 50కి పైగా మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాల్సిన బాధ్యత కూ డా ఐసీడీఎస్ అధికారులది కదా మరి వారు ఏమి చేస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొత్త భవ నం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నాను.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

బోధన్,అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యోగులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ వెంకట నారాయణ సూచించారు. గురువారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రిటైర్డ్ ఉద్యోగులు బ్యాంకుకు వెళ్లినప్పుడు అపరిచిత వ్యక్తులకు ఎటువంటి డాటా, ఓటీపీలు చెప్పవద్దన్నారు. బ్యాంకుల వద్ద అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఏటీఎం డబ్బులు తీసే దగ్గర సాధారణ వ్యక్తులుగా నిలబడి మోసం చేస్తారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, మాజీ రాష్ట్ర పీఆర్‌టీయూ జనరల్ సెక్రెటరీ రవి కిరణ్, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ప్రదీప్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇసుక కోసం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పాట్లు

- సొమ్ము చేసుకుంటున్న దళారీలు



మండల కేంద్రంలో ఉన్న ఇసుక డంప్

బోథ్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇసుక ధరలు అమాంతంగా పెరగడంతో ఇందిరమ్మ ఇళ్ల లబిదారులు ఇసుక కోసం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక డప్పులను గుర్తించి ఒక ట్రాక్టర్ ఇసుక 6500 నిర్ణయించి వారికి కేటాయించిన డబ్బులు నుంచి తీసుకొని రవాణా చేస్తున్నారు. అయితే ఇదే అదునుగా భావించిన కొంత మంది దళారీలు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో వచ్చిన ఇసుకను అడ్డగోలుగా విక్రయిస్తూ డబ్బులు సంపాదించుకుంటున్నారు. అన్న విమర్శలు వస్తున్నాయి. బూత్ మండల కేంద్రంలో ఈ విధమైన ఇసుక దందా జోరుగా కొనసాగుతున్నది. ఒక ట్రాక్టర్ వెనుక 3000 లబ్ధి బోథ్ మండలానికి కేటాయించిన డంపునుంచి తీసుకు వచ్చిన ఇసుకను స్థానికంగా కొందరు వ్యాపారులు డంపుడంపు చేసి రూ.9500 విక్రయిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అయితే వాస్తవానికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో వచ్చే ఇసుక రూ.6500లుగా విక్రయిస్తున్నారు. అయితే మధ్య దళారీల రంగ ప్రవేశంతో ట్రాక్టర్ ఇసుక 9500 నుంచి పదివేల వరకు చేరింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం తీసుకు వచ్చిన ఇసుకను డంపు చేసి విక్రయిస్తున్న వారిపై మండల అధికారులు నిఘా వేయాలని స్థానికులు కోరుతున్నారు.

రైతుల బోనస్ కాజేయడం సిగ్గుచేటు



కోటగిరిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కోటగిరి,అక్టోబరు9(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పంట పండించే కర్షకుడికి ప్రభుత్వం బోనస్ ఇస్తే కర్షకుడి ముసుగులో ఖద్దర్ చొక్కాలు బోనస్ కాజేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. కోటగిరి సహకార సంఘంలో 618మంది రైతులకు బోనస్ వస్తే.. మండల, జిల్లా నేతలు తమ కుటుంబీకుల పేర్ల మీద సుమారు రూ.4.50 లక్షలు కాజేశారన్నారు. గతంలో విచారణ అధికారిగా అంబర్‌సింగ్‌ను నియమించారన్నారు. విచారణ అధికారి అక్రమార్కులతో చేయి కలిపి అవినీతి బయటకు రానీయలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, విచారణ అధికారి అంబర్‌సింగ్‌ను తప్పించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి, శ్రీనివాస్ రావు, నజీర్, సంతోష్, గంగాప్రసాద్, విజయ్, అరవింద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా కుమురం భీం వర్ధంతి



నివాళులర్పిస్తున్న దృశ్యం

సిరికొండ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కుమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకుని కొమురంభీం ఆశయ సాధన కమిటీ, తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొమురంభీం చౌక్ వద్ద గురువారం ఉదయం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తొలుతగా కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా కుమురం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షనీయమని అన్నారు. ఇందుకు కారణమైన రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ పెద్దలు తుడుందెబ్బ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జల్ జమీన్ జంగిల్ నినాదంతో కొమురంభీం ఆదివాసీల తరపున అలుపెరగని పోరాటం చేశారని ఆదివాసీలకు ఆనాడే పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారని అదే విధంగా 1/70 పెసా చట్టం అమలు చేయాలని, ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాన్ని కొమురంభీం చేశారని ఆయన సేవలను కొనియాడారు. కొమరంభీం ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేలా ఆదివాసీ బిడ్డలు కృసి చేయాలని తుడందెబ్బ మండల అధ్యక్షుడు కుమ్ర యాదవ్‌రావ్, కొమురంభీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కొట్నాక్ పాండు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడందెబ్బ నాయకులు కుమ్రం రఘురాం, అనిల్‌కుమార్, సార్మేడి పెందూర్ అమృత్‌రావు, గేడందత్తు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కలిసిన పార్టీ నేతలు

బోధన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లోని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. మండల పార్టీ సీనియర్ నాయకులు పోతారెడ్డి ఆధ్వర్యంలో చిన్నమావంది, పెద్దమావంది తదితర గ్రామాల నాయకులు ఆయన వెంట ఉన్నారు. బోధన్ మండలంలోని ఎంపీపీ,. జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల ప్రక్రియపై చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతారెడ్డి తెలిపారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

వేల్పూర్, అక్టోబరు 9(ఆంధ్ర జ్యోతి): మండలంలోని పడిగెల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మ్యాక శ్రీకాంత్ మాట్లాడారు. పిల్లలకు మానసిక ఒత్తిడిని ఏ విధంగా జయించాలనే అంశంపై వివరించారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నారాయణగౌడ్, కోశాధికారి విజయానంద్, జడ్‌సీ పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు వెంకట్‌రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థుల వివరాలు సరిచేసుకోవాలి

నిర్మల్‌రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి):యూడైస్ ప్లస్‌లోని పదోతరగతి విద్యార్థుల వివరాలు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వెబ్‌సైట్‌లో ఉంచామని, వాటిని సరిచేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న కోరారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ ఎస్ఎస్‌సీ ఐడీ, పాస్వర్డ్ ద్వారా వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలని సూచించారు. వెబ్‌సైట్‌లో గల వివరాలను హెచ్‌ఎంలు తమ పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ ప్రకారం సరి చూసుకోవాలని తెలిపారు. ఏవైనా తప్పులుంటే వాటిని యూడైస్ ప్లస్‌లో అప్డేట్ చేసుకోవాలని సూచించారు.


బాక్సింగ్‌లో కేజీబీవీ బాలికల ప్రతిభ



మెడల్స్ సాధించిన బాల, బాలికలు

దిలావర్‌పూర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 జోనల్‌స్థాయి బాక్సింగ్ పోటీల్లో దిలావర్‌పూర్ కేజీబీవీ బాలికల ప్రతిభ కనబరిచి బంగారు, వెండిపతకాలు సాధించారు. జిల్లాకేంద్రంలోని ఎన్‌టీఆర్ మినీస్టేడియంలో నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో కేజీబీవీలో ఇంటర్ మొదటిసంవత్సరం చదువుతున్న యు.పల్లవి జోనల్‌స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించగా, పదోతరగతి చదువుతున్న జి.అక్షర రెండోస్థానంలో నిలిచి వెండిపతకం సాధించింది.

స్టేతో జనరల్‌లో నూతనోత్తేజం



భైంసా, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల ప్రక్రియపై గురువారం హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జనరల్ వర్గానికి చెందిన ఆశావహుల్లో మళ్లీ ఆశలు రేకెత్తాయి. స్టే విధింపు వారిలో నూతనోత్తేజాన్ని నింపింది. ఇప్పటి వరకు రిజర్వేషన్ కేటాయింపుల కారణంగా పోటీచేసే అవకాశాలు కోల్పోయిన జనరల్ వర్గీయులకు హైకోర్టు స్టే విధింపుతో ఊరట చెందా రు. రిజర్వేషన్ల ఖరారు కారణంగా అవకాశాలు తగ్గిపోవడంతో నిరాశ పడిన వారందరికీ ఇప్పుడు ఆశలు రేకెత్తాయి. హైకోర్టు తాజా నిర్ణయం మేరకు ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో మార్పులు,చేర్పులు చోటు చేసుకోనున్నాయని జనరల్ వర్గీయులు అంచనా వేస్తున్నారు. అనేక స్థానాల్లో రిజర్వేషన్లు మారానున్నాయనే భావనతో వారందరూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగేందుకు సన్నద్ధమవుతున్నారు. గణనీయమైన మార్పులు జరుగనున్నాయని ఆశావహులు లెక్కలు వేసుకుంటూ ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. ఇకపోతే ఈ అంశం తుది తీర్పు వెలువడే వరకు ఎన్నికల ప్రక్రియ ఏ విధంగా ముందుకు సాగుతుందో అనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. జనరల్ వర్గపు ఆశావాహులు మాత్రం హైకోర్టు స్టే విధింపు ఉత్తర్వులు కొత్త ఊపునిచ్చిందని పేర్కొంటున్నారు.

మందులోళ్లు.. మాయగాళ్లు

- నిబంధనలకు విరుద్ధంగా హెచ్1 డ్రగ్స్ అమ్మకాలు
- బిల్లులు ఇవ్వకుండానే దగా
- అధికారుల తీరుపై అనుమానాలు



తనిఖీలు నిర్వహిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ (ఫైల్)

నిర్మల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు ప్రైవేటు మెడికల్‌షాపులు ఇష్టారాజ్యంగా అమ్మకాలను సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వారం రోజుల నుంచి నిర్మల్ జిల్లాలో ఔషధనియంత్రణ అధికారులు జరుపుతున్న తనిఖీల్లో పెద్దఎత్తున అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రస్తుతం ఇన్‌చార్జి అధికారి పర్యవేక్షణలో జిల్లా మెడికల్ షాపుల తనిఖీల వ్యవహారం కొనసాగుతున్న కారణంగా పర్యవేక్షణ లోపించి అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని అంటున్నారు. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా ఉన్న మెడికల్‌షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా పెద్దఎత్తున మత్తుమందుల అమ్మకాలు జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. గతంలో నిర్మల్ జిల్లాలోని ఆరుమెడికల్ షాపులపై దాడులు జరిపిన టాస్క్‌ఫోర్స్ బృందాలు ఈ దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా షెడ్యూల్ హెచ్1 మత్తుమందులను అమ్ముతున్నట్లు నిర్ధారించారు. షెడ్యూల్ హెచ్1బీ ప్రకారం మొత్తం 46 రకాల మందులను అమ్మేటప్పుడు అనేక నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా క్వాలిఫైడ్ డాక్టర్ రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ ఉంటేనే ఈ మందులను విక్రయించాలి. అలాగే హెచ్1 రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి. దీంతో పాటు బిల్లును సైతం తప్పనిసరిగా కొనుగోలుదారునికి ఇవ్వాలి. అయితే జిల్లాలోని అనేక మెడికల్‌షాపుల్లో ఈ నిబంధనలను యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయన్న ఫిర్యాదులున్నాయి. సంబంధిత ఆఫీసర్‌లు మత్తుమందుల అమ్మకాలపై సీరియస్‌గా చర్యలు తీసుకోకపోతుండడం మెడికల్ షాపులకు వరంగా మారుతోంది. మత్తుఫార్ములాతో కూడిన టాబ్లెట్, దగ్గు సిరప్‌లను అడ్డగోలుగా అమ్ముతూ మెడికల్ షాపుల యాజమాన్యాలు లక్షల రూపాయలను ఆర్జిస్తున్నాయన్న విమర్శలున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు భైంసా, ఖానాపూర్ పట్టణాల్లోనే కాకుండా మండల కేంద్రాల్లోని కొన్ని మెడికల్ షాపులు ఇలా నిబంధనలకు విరుద్ధంగా షెడ్యూల్ హెచ్1 ట్యాబ్లెట్లు,



దగ్గుసిరప్‌లను అమ్ముతున్నాయన్న ఫిర్యాదులున్నాయి. చాలా మెడికల్ షాపుల్లో ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులను విక్రయిస్తున్నారని, అలాగే ఏ ఒక్క షాపులో కూడా ఫార్మాసిస్టు ఉన్న దాఖలాలు లేవంటున్నారు. గతంలో హెచ్1 మందులను అమ్మిన ఆరు దుకాణాలను అధికారులు సీజ్‌చేశారు. అయినప్పటికీ మార్పు లేదంటున్నారు.

నిఘా కరువు

సరైన తనిఖీలు లేకపోవడంతో మెడికల్ షాపులు ఇష్టారాజ్యంగా జనరిక్ మందులను సైతం అంటగడుతున్నాయన్న విమర్శలున్నాయి. మందులు కొనుగోలు చేసిన వారికి బిల్లులు ఇవ్వకపోవడం, మందుల షాపులలో ఫార్మాసిస్టు నియమించకపోవడం, అన్‌క్వాలిఫైడ్ సిబ్బందితో మందుల విక్రయాలు కొనసాగించడం, మత్తును కలిగించే ట్యాబ్లెట్స్, దగ్గు సిరప్‌లను అమ్ముతున్నారన్న విమర్శలున్నాయి.

ఇష్టారాజ్యంగా విక్రయాలు...

జిల్లావ్యాప్తంగా పలు మందుల దుకాణాల్లో నిషేధిత దగ్గుమందులను ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇటీవల రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కోల్డ్రిఫ్ దగ్గు మందు తాగిన పలువురు పిల్లలు మృత్యువాత పడ్డ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్ శాఖ అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఇలాంటి విషపూరిత దగ్గు మందుల కారణంగా వందలాదిమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయితే ఇలాంటి దగ్గు మందుల విక్రయాలను అరికట్టాల్సిన డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్‌లు ఆ దిశగా దృష్టి సారించకపోతుండడం విమర్శలకు తావిస్తోంది. అధికారుల పర్యవేక్షణ, నిఘా లోపంపైనా కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఆర్ఎంపీలతో మిలాఖత్ ?

పల్లె ప్రాంతాల్లోని మెడికల్ షాపులు అక్కడి ఆర్ఎంపీలతో మిలాఖత్ అవుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఒక్కో ప్రిస్క్రిప్షన్‌పై మొత్తం కొనుగోళ్లను బట్టి ఆర్ఎంపీలకు కమీషన్‌లు చెల్లిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఎమ్మార్పీ ఎక్కువగా ముద్రించి ఉన్న మందులను రోగులకు అంటగడుతున్నారన్న ఆరోపణలున్నాయి. అలాగే ఆర్ఎంపీలు ఎక్కువ పర్సంటేజ్ వచ్చే మందులను అంటగడుతున్నారనే విమర్శ ఉంది.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించండి

- నర్సులకు డీఎంహెచ్‌వోఎస్ రాజేందర్ సూచన



30 పడకల ఆసుపత్రిలో డీఎంహెచ్‌వోఎస్ రాజేందర్

నర్సాపూర్(జి), అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని డీఎంహెచ్‌వోఎస్ (జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త) రాజేందర్ గురువారం ఆకస్మికతనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు, ప్రసవాల వివరాలను పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రమోద్ చంద్రారెడ్డి ఈ సందర్భంగా డీఎంహెచ్‌వోఎస్‌కు వివరాలు అందజేశారు. ఆసుపత్రిలో జూలై నెలలో 22, ఆగస్టులో 24, సెప్టెంబరులో 25 చొప్పున మొత్తం 71 ప్రసవాలు జరిగాయని వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వోఎస్ రాజేందర్ మాట్లాడుతూ... ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ నార్మల్ డెలివరీలు (సాధారణ ప్రసవాలు) జరిగేలా మరింత చొరవ తీసుకోవాలని నర్సులకు ప్రత్యేకంగా సూచించారు. నర్సులు విమల, లలిత, అన్నపూర్ణలకు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణలో నార్మల్ డెలివరీలు అత్యంత కీలకమని, దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించే విషయంలో సిబ్బంది రాజీ పడకూడదని డీఎంహెచ్‌వో సూచించారు. ఆసుపత్రిలో మౌలిక సవుతల కల్పనకు కృషి చేయాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, ఏ ఒక్క సిబ్బంది గైర్హాజరైనా ఖచ్చితంగా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైద్యులు రాజశేఖర్, వంశీకృష్ణ, సురేష్, అరవింద్, సురేందర్ రెడ్డి, ముఖేష్, మాధవి, స్వప్న, నిహారిక పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోండి



ఎంపీడీవోకు ఫిర్యాదు అందజేస్తున్న మహమ్మద్ జాబీర్

నర్సాపూర్(జి), అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్(జి) మేజర్ గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ మిషన్ (ఎస్‌బీఎం) నిధుల దుర్వినియోగం ఆర్టీఐ చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఆర్టీఐ కార్యకర్త మహమ్మద్ జాబీర్ అడిగిన ప్రశ్నకు గ్రామ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన సమాధానంలో వాల్‌పెయింటింగ్ పనుల కోసం కెనరా బ్యాంక్ అకౌంట్ నెంబర్ ద్వారా ఒకరి ఖాతాకు రూ. 54,000లు బదిలీ అయినట్లు తేలింది. అయితే దీనికి సంబంధించిన బిల్లులు (వోచర్లు) అందుబాటులో లేవని కార్యాలయం తెలిపింది. ఆర్టీఐ కార్యకర్త జాబీ ర్ ఈ అక్రమంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో నకిలీ బిల్లుల ఆరోపణలు ఎదుర్కొన్న ఓ కార్యదర్శి ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ప్రజాధనాన్ని కాజేసిన వారిపై పారదర్శకంగా విచారణ జరి పి, కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

నిర్మల్‌రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : వరల్డ్ ఐ సైట్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ ధర్మసాగర్ స్టాచ్యూ నుంచి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ... కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి విటమిన్ ఏ అధికంగా గల ఆహార పదార్థాలను తీసుకోవాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆ తర్వాత సూపరిండెంట్ జిల్లా వైద్య విధాన పరిషత్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ... ముఖ్యంగా ప్రజలకు కంటి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలను తెలియజేయడానికి, అంధత్వాన్ని నివారించడానికి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ప్రజలు మొబైల్‌ఫోన్స్ కంప్యూటర్లను వాడినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

అధికారులు సమయపాలన పాటించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్



హెల్ప్‌డెస్క్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

కడెం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అభ్యర్థులకు సకాలంలో సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతిరోజు స్వీకరించిన పత్రాలను భద్రపరచి, సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్లపై రోజువారీ నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు. పరిశీలనలో జడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో విజయలక్ష్మి, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించి ఎంపీడీవో లక్ష్మీకాంత్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే వివరాలు అందించాలని అధికారులతో పేర్కొన్నారు.

శిక్షణను వినియోగించుకోవాలి

- వైద్యశాఖ రీజనల్ డైరెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న రీజినల్ డైరెక్టర్

నిర్మల్‌రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో లింఫాటిక్ ఫైలేరియా వ్యాధిని నియంత్రించడానికి, నివారించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేపై జిల్లాలోని వైద్యాధికారులు, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు, ఆరోగ్య పర్యవేక్షకులకు, మహిళా ఆరోగ్య సహాయకులకు, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ రీజనల్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ... జిల్లాలో లింఫాటిక్ ఫైలేరియా వ్యాధి ప్రసరణను తెలుసుకునేందుకు ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సర్వే అనంతరం ఫైలేరియా వ్యాధి వ్యాప్తి తగ్గిందా, అన్నది తెలుస్తుందని, తద్వారా మాస్‌డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందా అన్నది తెలుస్తుందని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాల్లో 20 సంవత్సరాల పైబడిన ప్రజలకు ఫైలేరియా పరీక్ష స్ట్రిప్స్ ద్వారా రక్తాన్ని పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం డీఎంహెచ్‌వోఎస్ (జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త) డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ... శిక్షణ కార్యక్రమాన్ని సరిగ్గా వినియోగించుకుని ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేను పకడ్బందీగా గ్రామాల్లో నిర్వహించాలని కోరారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ శిరీష, జాతీయ కీటక జనిత వ్యాధుల రాష్ట్ర కన్సల్టెంట్ తిరుపతి, ఫైలేరియా కన్సల్టెంట్ ఎం.లక్ష్మణ్, తదితరులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ ఆశిష్ రెడ్డి, డాక్టర్ రాజారమేష్, డిప్యూటీ జిల్లా విస్తరణ మీడి యా అధికారి బారెరవీందర్, వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షక అధికారులు, ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యం



విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి

నర్సాపూర్(జి), అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ కార్యదర్శి లోక సంధ్యారాణి చొరవతో గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కృషి జరుగుతోంది. దాతలు, కార్యదర్శి స్వయంగా అందించిన 161 స్టీల్ ప్లేట్లను శుభకార్యాలకు ఉచితంగా అందిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించారు. ప్రజల సహకారంతో లక్ష్యాన్ని సాధిస్తామని కార్యదర్శి ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు... మంజూరైన 37 ఇళ్లలో 30 ఇళ్లకు మార్కౌట్ పూర్తయి, 24 ఇళ్ల పనులు కొనసాగుతున్నాయి. పారిశుధ్య కార్మికులు 8 మంది కార్మికులకు పంచాయతీ నిధుల నుంచి ప్రమాద బీమా కట్టించారు. పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం అభివృద్ధికి ప్రభుత్వ స్థలాల కొలతలను పూర్తి చేయాలని తహసీల్దార్ కార్యాలయాన్ని కోరారు.

నాసిరకం భవనంపై ప్రజల ఆగ్రహం...

కాని గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవన నాణ్యత లోపంతో ఉండటం వల్ల వర్షానికి కారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లైబ్రరీలో విధులు నిర్వహిస్తున్నారు. కొత్త భవనం నిర్మాణంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపక్షాల కుమ్మక్కుతోనే హైకోర్టు స్టే

- కేంద్ర మాజీ మంత్రి చారి



సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి చారి తదితరులు

భైంసా, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్షాల కుమ్మక్కుతోనే స్టే వచ్చిందని కేంద్ర మాజీ మంత్రి చారి అన్నారు. ప్రతిపక్ష పార్టీల కుమ్మక్కు రాజకీయాలు, కుట్రపూరిత విధానాల మూలంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు దూరమవుతుందన్నారు. పభుత్వం జారీచేసిన జీవో అమలుపై హైకోర్టు స్టే విధించే పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర మాజీమంత్రి డా.ఎస్.వేణుగోపాల చారి ముథోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ బోస్లే నారాయణ రావ్ పాటిల్‌తో కలిసి మాట్లాడారు. గురువారం భైంసాలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీవర్గాల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విషయంలో బీసీవర్గాలు ఎంత మాత్రం నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో కట్టుబడి ఉందని తేల్చిచెప్పారు. సుప్రీం కోర్టుకు వెళ్లే విషయంలో నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. రిజర్వేషన్ల స్టే విధింపు ప్రక్రియపై ప్రతిపక్ష పార్టీలు సంబర పడటం తాత్కాలికానికే పరిమితం కానుందన్నారు.

పోలీసుల తీరు అభినందనీయం



డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు

నిర్మల్‌రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : పోలీసుల తీరు అభినందనీయమని ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ప్రతిబుధవారం 'నారీశక్తి' కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీస్‌సిబ్బంది బాధితుల సమస్యలను పరిష్కరించారని ఎస్పీ జానకిషర్మిల తెలిపారు. తమ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ డ్యూటీతో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారన్నారు. గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్‌నేరాల గురించి అవగాహన కల్పించారన్నారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్‌లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్‌లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీకల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణాపై ప్రజలకు చైతన్యం కల్పించారు.

అనంతరం నారీశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్‌అండ్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ 'నారీశక్తి' కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.